# విరోధి: ఉగాది

- వేమూరి వేంకట రామనాథం

క. మురిపమున నలువ యొసగెను
"విరోధి" నామమ్ము నీకు వింత గొలుపుచున్;
మఱి నీ పేరున కనువగు
పరాక్రమము జూపు మశుభ వర్తనములపై. → 1

క. సంఘక్షేమమ్ముపై ను
ల్లంఘన మొనరించు దుష్టులకు రూక్షముగా
సంఘాతము కల్పించుచు
లంఘింపుము దీన జనుల రక్షణ కొఱకై. → 2

క. ఏటి కొక నాడు దర్శన
పాటవమును చిమ్ము నూత్న వర్ష జ్యోతీ,
మీటుము వీణా విశదో
ద్ఘాటనను విరోధ మహిత కార్యోద్ధతిపై. → 3

**అర్థములు**

*1. నలువ = బ్రహ్మ.*

*2. ఉల్లంఘన = అతిక్రమణము.*
*రూక్షము = కఱకైన.*
*సంఘాతము = గట్టి దెబ్బ.*
*లంఘింపుము = దూకుము.*

*3. పాటవము = నైపుణ్యము.*
*జ్యోతి = వెలుగు.*
*ఉద్ఘాటన = ఉగ్గడించుట, మ్రోత.*
*ఉద్ధతి = గర్వము.*
*విరోధము + అహిత = విరోధ మహిత.*

*విరోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో ...*